మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక

## ప్రచారం..ముమ్మరం



8లో..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 215 | మంగళవారం | 10 - 02 - 2026 | పేజీలు: 8 | వెల: 4




## ఖర్చు చేసే ప్రతి రూపాయి
# ప్రజలకు ఉపయోగపడాలి

- ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా అభివృద్ధి కొనసాగింపు
- పనుల అమలులో అలసత్వం వద్దు క్షేత్రస్థాయి లోపాలపై హెచ్చరిక
- పారదర్శకతే ప్రభుత్వ విధానం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం

మన గళం, అమరావతి : రాష్ట్ర ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు వెళ్తోందని చెప్పారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం మార్గదర్శకాలుగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, శాఖల కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, నాలుగు గోడల మధ్య తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థవంతంగా చేరాలంటే అందరూ సమష్టిగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఖజానా నుంచి వెచ్చించే ప్రతి రూపాయి



విలువైనదని స్పష్టం చేశారు. పెట్టే ఖర్చుకు తగిన ప్రయోజనం ప్రజలకు అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

2 లో..



## రష్యా చమురుకు
# భారత్ బ్రేక్?

- రిఫైనరీలు కొత్త ఆర్డర్లకు విరామం
- అమెరికాతో ట్రేడ్‌డీల్ ప్రభావం?

మన గళం, న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన ప్రధాన రిఫైనరీ సంస్థలు రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడాన్ని దాదాపుగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కథనం ఒక ప్రముఖ అంతర్జాతీయ మీడియా ఏజెన్సీలో ప్రచురితమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియంతో పాటు దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రిఫైనరీ సంస్థ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రష్యా ఇంధనాన్ని కొనుగోలు

2 లో..

## దేశ భవిష్యత్తుకూ
# యువత ఆలోచన



- ప్రధాని మోదీ ప్రశంస
- 'వికసిత భారత్'పై విద్యార్థుల దృష్టి
- చిన్న క్రమశిక్షణే పెద్ద మార్పుకు బీజం
- పరీక్షా పే చర్చకు రికార్డు స్పందన

2 లో..

మన గళం, న్యూఢిల్లీ : 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని అన్నారు. 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి

## అన్నమయ్య జిల్లాలో
# బర్డ్ ఫ్లూ కలకలం




- సదుం మండలంలో 24 వేలకుపైగా కోళ్ల మృతి
- అప్రమత్తమైన యంత్రాంగం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మన గళం, డెస్క్ : ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో

2 లో..

# శివస్వాములకు అన్న సంతర్పణ





(మన గళం,కర్నూలు రూరల్) : శివస్వాములకు అన్న సంతర్పణ జరిగింది. మరో 6

2 లో..

## రెండు స్థానాల నుంచి
# బరిలోకి విజయ్

- విరుగంబాక్కంతిరుచ్చి తూర్పుపై దృష్టి
- చెన్నైకే పరిమితం కాదన్న సంకేతం




మన గళం, చెన్నై : నటుడు, తమిళగ వెట్రి కజగం అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతు న్నట్లు తెలుస్తోంది. రానున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నారని

2 లో..

# విజయవాడకు భారీ రోడ్డు అభివృద్ధి

- రూ.73 కోట్లతో మూడు కీలక రోడ్ల అప్‌గ్రేడ్
- ఏపీసీఆర్‌డీఏ నిధులతో టెండర్లు పునఃప్రకటన



2లో..

# ఆరోగ్యం జనాభా నిర్వహణపై కూటమి ప్రభుత్వ కీలక అడుగులు

2 లో..



# రష్యా చమురుకు భారత్ బ్రేక్?



చేసేందుకు తాజాగా ఎలాంటి ఆఫర్లు వెల్లడించలేదని ఆ కథనం పేర్కొంది. మార్చి, ఏప్రిల్ నెలలకు అవసరమైన ఆయిల్ లోడింగ్‌కు సంబంధించి ఇప్పటివరకు కొత్త ఆర్డర్లు రాలేదని సమాచారం. అయితే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, రిలయన్స్ సంస్థలు మాత్రం మార్చి నెలకు సంబంధించిన కొంతమేర ఆర్డర్లను గతంలోనే బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భారతీయ రిఫైనరీ కంపెనీలు మాత్రం తమ ఆర్డర్లను పూర్తిగా నిలిపివేసినట్లు కథనంలో వెల్లడైంది. ఇదిలా ఉండగా, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భారత్ ట్రేడ్‌డీల్ కుదుర్చుకున్న నేపథ్యంలోనే రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారతీయ రిఫైనరీలు వెనకడుగు వేస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల మధ్య రష్యా నుంచి భారత్‌కు జరిగే ఇంధన దిగుమతులు గత 38 నెలల కనిష్ట స్థాయికి పడిపోయినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

2025 డిసెంబర్ నెలలో రష్యా నుంచి చమురు దిగుమతుల విలువ 2.7 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు సమాచారం. ఆయిల్ దిగుమతులపై భారత ప్రభుత్వం నుంచి నేరుగా ఎలాంటి ఆదేశాలు జారీ కాలేదని చెబుతున్నప్పటికీ, కంపెనీలు మాత్రం కొత్తగా ఎలాంటి ఆర్డర్లు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఈ పరిణామం భవిష్యత్‌లో భారత్‌రష్యా ఇంధన వాణిజ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్న అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది.

# ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి

శాఖల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున పనులు ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. మొదటి విడత పల్లె పండుగ కార్యక్రమం కింద రూ.2,500 కోట్లు, పల్లె పండుగ 2.0 కింద రూ.5,700 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరచేందుకు 'అడవి తల్లి బాట' పథకం కింద రూ.1,005 కోట్లు వెచ్చించామని చెప్పారు. అలాగే సాస్కీ నిధుల ద్వారా రూ.2,123 కోట్లతో నియోజకవర్గాల ప్రాధాన్యత మేరకు పనులు జరుగుతున్నాయని, మొత్తం రూ.11,328 కోట్ల పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.28 వేల కోట్ల పనులకు అనుమతులు లభిస్తే, ఇప్పటికే రూ.10 వేల కోట్ల పనులు ప్రారంభించామని తెలిపారు.

అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులతో ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో క్షేత్రస్థాయిలో ఇంకా కొన్ని లోపాలు కనిపిస్తున్నాయని, కొన్ని ఫిర్యాదులు కూడా అందుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి సరైన దిశానిర్దేశం చేయాలని, ప్రభుత్వం అప్పగించిన పనులను నిబద్ధతతో, నిజాయతీగా పూర్తి చేయాలని సూచించారు. పారదర్శకతే ప్రభుత్వ విధానమని, ఈ విధానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు ముమ్మరం చేసింది. సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా భారీ సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయి. పరిస్థితిని గమనించిన పశుసంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మృతిచెందిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవాండ్లపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై తెలిపారు. కంభంవారిపల్లెకు సంబంధించిన నివేదిక ఇంకా రావాల్సి ఉందని వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తమ ప్రాంతాల్లో కోళ్లు లేదా ఇతర పక్షులు అసాధారణంగా మరణిస్తే వెంటనే 70139 14401 లేదా 93982 62752 నంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు.

కోడి మాంసం విషయంలో ప్రజలు అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా అరుదని స్పష్టం చేశారు. అయితే మాంసాన్ని 100 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తినడం సురక్షితమని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడిమాంసం, గుడ్లకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు.

# దేశ భవిష్యత్తుకూ యువత ఆలోచన

దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలనే విద్యార్థుల ఆలోచనలను ఆయన అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల పౌరుల్లో కనిపించే క్రమశిక్షణను ప్రతి భారతీయుడు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం లాంటి చిన్న అలవాట్లు దేశానికి ఎంత మేలు చేస్తాయో విద్యార్థులకు వివరించారు. దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి బాధ్యతాయుత ప్రవర్తన పాటిస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించాలన్నారు. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత్ నిర్మాణానికి పునాదులవుతాయని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి సాధారణ చర్యలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. స్ఫూర్తి, ప్రేరణలు విజయానికి అదనపు అంశాలే కానీ, నిజమైన పునాది మాత్రం క్రమశిక్షణేనని స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషమని తెలిపారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించడమే కాకుండా దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మోదీ పేర్కొన్నారు.

# శివస్వాములకు అన్న సంతర్పణ



రోజుల్లో మహాశివరాత్రి పర్వదినం జరుగనున్న నేపథ్యంలో శ్రీశైల క్షేత్రానికి కాలి నడకన పలు ప్రాంతాల నుంచి శివమాలాధారులతో పాటు భక్తులు కాలినడకన వెళ్తున్న సంగతి పాఠకులకు విదితమే. ఈ క్రమంలో పర్ల గ్రామానికి చెందిన బోయ రాజు,కుటుంబ సభ్యులు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరు మండలం, మార్కాపురం స్టేజి వద్ద ఉన్న శివాలయం ప్రాంగణంలో వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి వందలాది భక్తాదులకు భోజనం వడ్డించి,భగవంతుడి ఆశీస్సులకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పర్ల గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# విజయవాడకు భారీ రోడ్డు అభివృద్ధి

విజయవాడ, ఫిబ్రవరి 9 :మన గళం, విజయవాడ నగర రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఏపీసీఆర్‌డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ.73 కోట్లకు పైగా వ్యయంతో మూడు ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లను పునఃప్రకటన చేసింది. ఈ పనులతో నగరంలోని ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రహదారి భద్రత మరింత మెరుగుపడనుంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా


బల్లెంవారి వీధి జంక్షన్ నుంచి నిడమానూరు మెయిన్ రోడ్ జంక్షన్ వరకు హెచ్.టీ. లైన్ రోడ్‌ను రూ.25.40 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

అలాగే బల్లెంవారి వీధి నుంచి పోరంకినిడమానూరు మెయిన్ రోడ్ వరకు మహానాడు రోడ్ ఎక్స్‌టెన్షన్ పనులను రూ.25.21 కోట్లతో చేపట్టనున్నారు.

ఇక బందర్ రోడ్ నుంచి హెచ్.టీ. లైన్ రోడ్ జంక్షన్ వరకు బల్లెంవారి వీధి రోడ్‌ను రూ.22.35 కోట్లతో మెరుగుపరచనున్నారు.

ఈ మూడు రోడ్లను ఆధునిక బీటీ హాట్‌మిక్స్ విధానంలో విస్తరణతో నిర్మించనున్నారు. మధ్యలో సెంట్రల్ డివైడర్లు, ఆధునిక వీధి దీపాల ఏర్పాటు చేయడం ద్వారా నగర రవాణా మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారనుంది. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీకి ఈ అభివృద్ధి పనులు ఊరట కలిగిస్తాయని అధికారులు భావిస్తున్నారు. విజయవాడ నగర అభివృద్ధిలో ఈ రోడ్డు ప్రాజెక్టులు కీలకమైన మైలురాయిగా నిలవనున్నాయని, పూర్తి అయిన తర్వాత ప్రయాణ సమయం తగ్గి నగర మొబిలిటీకి కొత్త ఊపొస్తుందని ఏపీసీఆర్‌డీఏ వర్గాలు వెల్లడించాయి

# రెండు స్థానాల నుంచి బరిలోకి విజయ్



సమాచారం. పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం కల్పించడమే ఈ వ్యూహం లక్ష్యమని టీవీకే నేతలు చెబుతున్నారు. పట్టణ ఓటర్లు, తొలిసారి ఓటు వేయనున్న యువత ఎక్కువగా ఉన్న విరుగంబాక్కం నియోజకవర్గం విజయ్‌కు అనుకూలంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేయడం ద్వారా పార్టీ చెన్నైకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్న సంకేతాన్ని ఇవ్వాలని భావిస్తున్నారు. వెలచ్చేరి, విక్రవాండి, నాగపట్టణం వంటి నియోజకవర్గాలను కూడా పరిశీలించినప్పటికీ, ఓటర్లతో ఉన్న పరిచయం, క్షేత్రస్థాయిలో పార్టీ సన్నద్ధతను బట్టి చివరకు విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇది విజయ్ తొలి ఎన్నిక కావడం, అధికార డీఎంకే బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలను పెంచుకునేందుకు తీసుకున్న జాగ్రత్త నిర్ణయంగా పార్టీ వర్గాలు వివరిస్తున్నాయి. ప్రస్తుతం విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలకు డీఎంకే ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ రెండు చోట్లా పోటీ ఆసక్తికరంగా మారనుంది. త్వరలోనే విజయ్ తన ప్రచార వ్యూహాలను అధికారికంగా ప్రకటించి, బహిరంగ సభలు, రాష్ట్రవ్యాప్త పర్యటనలను ముమ్మరం చేసే అవకాశం ఉందని టీవీకే వర్గాలు చెబుతున్నాయి.

# ఆరోగ్యం జనాభా నిర్వహణపై కూటమి ప్రభుత్వ కీలక అడుగులు

అమరావతి, ఫిబ్రవరి 9, మన గళం, ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడేలా వినూత్న కార్యక్రమాలను వరుసగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, జనాభా నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో విస్తృతంగా చర్చించి పలు కీలక ప్రకటనలు చేశారు. ప్రజారోగ్యం, పిల్లలకు పౌష్టికాహారం, జనాభా సమతుల్యత అంశాలపై స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డ్ బెనిఫిట్ సిస్టం ద్వారా సమగ్ర స్మార్ట్ కార్డులను జూన్ నాటికి పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డుల్లో కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలన్నీ ఈ కార్డు ద్వారా అందేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు. రియల్ టైం గవర్నెన్స్ విధానంలో ఇప్పటికే డేటా సేకరణ పూర్తయ్యిందని, జూన్ నాటికి సుమారు 1.4 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను అందించనున్నట్లు తెలిపారు. మొత్తం 24 రకాల వివరాలతో పాటు ప్రజలకు అందుతున్న సేవల సమాచారమూ ఇందులో ఉండనుంది. ఇక మార్చి నాటికి రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకురావాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో వృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జనాభా నిర్వహణకు స్పష్టమైన విధానం అవసరమని పేర్కొన్నారు. సంజీవని ప్రాజెక్ట్ ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం సరైన విధంగా అందేలా నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాలు తగ్గి నార్మల్ డెలివరీలు పెరిగేలా చర్యలు చేపట్టాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది ఏపీని ఎయిడ్స్ ఫ్రీ రాష్ట్రంగా ప్రకటించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. 60 ఏళ్లు దాటితే పని చేయలేమనే భావన ప్రజల్లో ఉండకూడదని, ఆ మానసికతను తొలగించేలా కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు అవసరమైన సప్లిమెంట్లు అందించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

మంగళవారం
10 - 02 - 2026
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి..సిపిఐ..




మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో సిపిఐ బికేఎంయు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బనగానపల్లె జాతీయ ఉపాధి హామీ కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. నిరసన అనంతరం ఏపీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తెస్తూ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ డిమాండ్స్ తో కూడిన మెమరాండము సమర్పించాము. కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్రమే 90 శాతం నిధులు భరించి పాత చట్టాన్ని అమలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించి పని అడిగిన వెంటనే పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు పని కల్పించలేని పక్షంలో సంవత్సరంలో 12 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ, నాగయ్య , ఖాదర్, సుబ్రహ్మణ్యం, కుళాయి స్వామి, సుబ్బయ్య ఆశ వర్కర్ సంఘం కార్యదర్శి వేదావతి మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఎల్లేశ్వరమ్మ ,వెంకట లక్ష్మమ్మ ,రామలక్ష్మమ్మ, పద్మావతి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మతేష్, ఎం నాగరాజు, హోటల్ రాముడు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వ దోపిడీపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆగ్రహం



మనగళం, నంద్యాల గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తీవ్రంగా ఖండించి, ఈ రోజు నంద్యాల్లో జరిగిని స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో గుంటూరు అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడం పూర్తిగా అన్యాయమని తీవ్రంగా ఖండించారు. ఈ తరహా చర్యలు కొనసాగితే రాబోయే రోజుల్లో వక్ఫ్ భూములు, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన స్థలాలు, ఇతర మతాలకు సంబంధించిన ఆస్తులు కూడా దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అన్యాయ స్వాధీనాలను పూర్తిగా వెనక్కి తీసుకుంటామని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ధీమాగా ప్రకటించారు. ప్రజల విశ్వాసాన్ని మోసం చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నంద్యాల్ మున్సిపల్ చైర్పర్సన్ మబున్నిసా, వైయెస్సార్సీపీ నంద్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, జిల్లా వైఎస్సార్సీపీ మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ ఆజాద్, వైయెస్సార్సీపీ నాయకులు గన్నీ కరీం, వైయెస్సార్సీపీ కౌన్సిలర్లు ఆరిఫ్, కలాం, బాసిద్, వైయెస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండల ఈశ్వర్ నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి




మన గళండోన్ అయ్యా:-కే రాజ్ కుమార్ తండ్రి కే గోవిందస్వామి (లేట్) అను నేను ఇంటి నెంబర్ ఒకటి నెంబర్ 1- 114-1-1 త్రివర్ణ కాలనీ గుత్తి రోడ్డు కు చెందిన నిరుపేద దళితుల్ని అయ్యా 4-2-2026న ఉదయం 8: 13 నిమిషాలకు డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు బస్ స్టాప్ దగ్గర ఉన్న అమ్మ హోటల్ వద్ద నేను టీ తాగుతూ ఉండగా నలుగురు కొత్త మనుషులతో నా ఎదురుగా వచ్చి నా వైపు వారికి కోపంగా వేలితో చూపిస్తూ ఉండగా నేను అతని దగ్గరికి వెళ్లి నా వైపు చేయి చూపించి చెబుతున్నావు అని నేను అడిగాను. ఎగిరి ఎగిరి పడొద్దు రా మాల నా కొడుకా ఇంకా ఎంత కాలం పట్టదు రమేష్ గాని కి పట్టిన గతే నీకు పడుతుంది అంటూ బూతులు తిడుతూ ఉండగా అంతలోనే అక్కడి నుండి బస్ ఎక్కి వెళ్ళి పోయినారు. నా ప్రక్కన ఉన్న కరీం,శివలింగం కూడా చూసి నారు. దీనిపై ఐ.ఎస్.హెచ్.ఓ సార్ ని కలసి ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళాము ఐ.ఎస్.హెచ్.ఓ గారు సి సి కెమెరాలను పరిశీలించమని స్థానిక సిబ్బందికి చెప్పారు. సీసీ కెమెరాలు చూసిన సిబ్బంది వాస్తవమేనని నిర్ధారించడంతో ఫిర్యాదు చేయమని చెప్పారు. నన్ను చంపాలని ఉద్దేశపూర్వకంగా మనుషులను పిలిపించుకొని నన్ను చేయి ఎత్తి చూపించడంతో పాటు అడిగిన నన్ను రమేష్ లాగే చంపుతానని బెదిరించిన బండల ఈశ్వరయ్య మరియు అతనితో పాటు వచ్చిన మరో నలుగురిపై కేసు నమోదు చేసి నాకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాను నాకు ఎలాంటి ప్రాణహాని జరిగిన దానికి బండల ఈశ్వర్ కారణమని తెలియజేస్తున్నాను.

తమ విధేయులు
(కే రాజ్ కుమార్)
s/o గోవిందస్వామి.
ఇ. నెం :- 1-114-1-1త్రివర్ణ కాలిని డోన్

# 12న బండే గురువుల జాతర..

**- పీఠాధిపతి శ్రీబండేగురుస్వామి**





నందవరం మనగళం న్యూస్ 9 : నందవరం మండల పరిధిలోనే స్థానిక పూలచింత గ్రామంలో ఈనెల 12న బండే గురువుల జాతర మహోత్సవానికి భక్తులు, ప్రజలు నాయకులు తరలి రావాలని పూలచింత మఠం 6వ పీఠాధిపతి శ్రీబండే గురుస్వామి కోరారు సోమవారం ఆయన మాట్లాడారు పూలచింత గ్రామంలో వెలసిన శ్రీసద్గురు బండే గురువుల జాతర మహోత్సవం ఈనెల 12న వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతేడాది అత్యంత వైభవంగా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈఏడాది కూడా అశేష భక్తులు విశేష పూజాది కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీబండేగురు మూర్తికి రుద్రాభిషేకం, 10 గంటల నుంచి అన్నదాన ప్రసాదం, మధ్యాహ్నం 2 గంటల నుంచి పల్లకి, నందికోలు, మేళ తాళాలతో శ్రీవారి మూలస్థానానికి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవం, రాత్రి 10 గంటల నుంచి అఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు బండే గురువు తెలియజేశారు.

# మహిళ మోక్ష స్టేట్ సెక్రటరీగా స్వాతి



మన గళం బనగానపల్లె : మహిళ మోక్ష స్టేట్ సెక్రటరీగా బత్తిని స్వాతిని ఎన్నిక చేయడం ఎంతో శుభ పరిణామమణి భారతీయ జనతా పార్టీ మాజీ కన్వీనర్ బనగానపల్లె బివి సుబ్బారెడ్డి సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తిని స్వాతి ఎన్నిక చేయటంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అభిరుచి మధు ఎంతగానో కృషి చేశారని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మునుముందు మహిళా మోక్ష కార్యక్రమాలను శ్రీమతి బత్తిని స్వాతి మహిళ మోక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేస్తూ భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామకం




भा० कि० यू० (अ) टिकैत जिन्दाबाद जय किसान
|| जय श्री राधे ||
भा० कि० यू० (अ) टिकैत जिन्दाबाद जय किसान

भारतीय किसान यूनियन (अ) टिकैत
भारत के किसानों का संगठन
केन्द्रीय कार्यालय - एच ब्लॉक 305 सेक्टर 12 प्रताप विहार
गाजियाबाद 201 009 उत्तर प्रदेश

क्रमांक
मनोनयन प्रमाण - पत्र
रजि० 0834

महोदय/महोदया,
सर्वश्री/श्रीमती Mahaboobvali Shaik पुत्र/पत्नी Ismael
ग्राम/मोहल्ला Mahammad Nagar विकास खण्ड तहसील Markapur जनपद Markapuram
State president Andhra Pradesh पद पर विराजमान/अधिकृत इस आशा व विश्वास के साथ किया जाता है कि आप भारतीय किसान यूनियन (अ) टिकैत के नीति व सिद्वान्त का पालन एवं जाति धर्म के भेद-भाव से ऊपर उठकर यूनियन के हित में कार्य करेंगे । सधन्यवाद !

दिनांक 08/02/2026

पदाधिकारी बनने वाले के हस्ताक्षर
पदाधिकारी बनाने वाले के हस्ताक्षर

మన గళం మార్కాపురం జిల్లా : భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు జాతీయ నాయకత్వం నుండి అధికారిక నియామక పత్రం అందింది. ఈ నియామకంపై జాతీయ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ రాజ్య మంత్రి చౌదరి ఫిదా హుసేన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్గా కొనసాగుతున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి, సామాజిక సేవా రంగంలో చురుకుగా పనిచేస్తూ అనేక సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన ఇప్పటికే సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, యోగ్దానం సహర సమితి, కరప్షన్ ఫ్రీ ఇండియా, స్వర్ణిమ్ భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ వంటి నాలుగు జాతీయ సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్కు భారతదేశ ఉపాధ్యక్షుడిగా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్గా కూడా సేవలందిస్తున్నారు. వివిధ సామాజిక, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతూ గుర్తింపు పొందిన ఆయనకు తాజాగా భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించబడటం విశేషంగా నిలిచింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ రంగంలో అవగాహన కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని సంఘ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతుల హక్కుల పరిరక్షణకు, వారి అభ్యున్నతికి కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామకంపై పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘ ప్రతినిధులు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అవసరమైన చోట రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని వారు ఆశిస్తున్నారు

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దర్శనం ఏర్పాట్లు



మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలు ఏర్పాట్లను చేయడం జరిగింది. ముఖ్యంగా భక్తులందరికీ కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు భక్తులందరు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది. అయితే జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదురోజుల పాటు అనగా 08.02.2026 నుండి 12.02.2026 వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించబడింది. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను ప్రముఖులకు కూడా నిర్ణీత వేళలలో మాత్రమే విరామ దర్శనం కల్పించబడుతోంది.

క్యూలైన్లు : భక్తుల సౌకర్యార్థం మొత్తం అయిదు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా శివదీక్షా భక్తుల ప్రత్యేక క్యూలైన్, వృద్ధులు, దివ్యాంగులకు మరో క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది. రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది. ఈ సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకువీలుగా మొత్తం 20 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. శీఘ్రదర్శనం (రుసుము రూ. 200/–లు) క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున (క్యాంటిన్ భవనం తొలగించిన చోట) నుంచి ప్రారంభమవుతున్నది. అతిశీఘ్రదర్శన క్యూలైన్ (రుసుము 500/–లు) గతంలో క్యాంపుకోర్టు భవనము గల ప్రదేశం నుండి ప్రారంభమవుతుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లుల క్యూలైన్ ఉమరామాలింగేశ్వరస్వామి ఆలయం ముందు నుంచి ప్రవేశం కల్పించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మంచినీరు అందించబడుతున్నాయి. అదేవిధంగా క్యూలైన్లలో కూడా భక్తులకు నిరంతరం మంచినీరు అందించడం జరుగుతున్నది. క్యూలైన్లలో అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేయబడ్డాయి. శివదీక్షా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు శివదీక్షా భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేయబడ్డాయి. శివదీక్షాభక్తులు దర్శనానికి వేచివుండేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ కల్యాణమండపంలో మొత్తం 4 కంపార్టుమెంట్లు ఆయా ఏర్పాటు చేయబడ్డాయి. దర్శనానికి వేచివుండే శివదీక్షా భక్తులకు నిరంతరం అల్పాహారం, మంచినీరు అందజేయబడుతున్నాయి. అల్పాహార అందజేతలో ఎటువంటి ఆలస్యం లేకుండా ఉండేందుకు చంద్రవతి కల్యాణమండపం వద్దనే అల్పాహార వంటకాలు చేయడం జరుగుతోంది. శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ శివదీక్షా భక్తుల దర్శనానికి కూడా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రవతి కల్యాణమండపం నుంచి ఈ క్యూలైన్ ప్రారంభమవుతున్నది. దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనానికి విడతల వారీగా, నిర్ధిష్ట సమయాలలో దర్శనానికి అనుమతించడం



జరుగుతోంది. క్యూలైన్లను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పలు క్యూలైన్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. అదేవిధంగా చంద్రవతి కల్యాణమండపాన్ని కూడా వారు ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరు కూడా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మవార్లను ప్రశాంతగా దర్శించుకోవాలన్నారు. భక్తులరద్దీ అధికంగా ఉంటోందని భక్తులందరు సంయమనంతో పాటించాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎపట్టికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారివారు పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషిస్తూ దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లపై చర్చిస్తున్నారు.

# ఆదోని జిల్లా సాధనలో కూటమి నేతల విఫలం.

**– ఆలూరు లో 60వ రోజుకు చేరుకున్న రిలే దీక్ష.**




(ఆలూరు మనగళం): ఆదోని జిల్లా సాధనలో కుదరత్ మొత్తం విఫలం చెందిందని ఆలూరు జె ఏ సి నాయకులు కత్తి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూల రామాంజనేయులు, వైసిపి ఆర్.టి.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టాల రాజు ఆరోపించారు. ఆలూరు బస్టాండ్ లో ఆదోని జిల్లా సాధన కోసం చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం 60 రోజుకు చేరుకున్నాయి.. ఈ దీక్షలో మాజీ సైనికులు మహేష్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం ఐదు వర్గాల ప్రజలు ఆందోళన రిలే దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.. పదవులు కాపాడుకునేందుకు కూటమి పార్టీ నాయకులు పాకులాడుతున్నారే తప్ప ముఖ్యమంత్రి ఎదుట ఏ ఒక్కరు ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.

# శివ దీక్షను స్వీకరించండి అనుగ్రహం పొందండి





**– ఓం నమశ్శివాయ.. ఓం నమశ్శివాయ.**

(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలో స్థానిక కోట వీధిలో వెలిసిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరిన శివ స్వాములు. తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం బిల్వార్చన శివ అష్టోత్తర నామావళి మహా మంగళహారతి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు యుగంధర్ స్వామి, మల్లికార్జున స్వామి, శివ రుద్రయ్య స్వామి, ఎర్రిస్వామి, మరియు శివ గురుస్వాములు, గుండయ్య స్వామి, పరమేశ్ స్వామి, ప్రవీణ్ స్వామి పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తి దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ





మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి దేవస్థానం వారు ఈ రోజు (08.02.2026) రాత్రి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ సాయిప్రసాద్, కార్యనిర్వహణాధికారి శ్రీ బాపిరెడ్డి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అధికారులు, అర్చకులు, వేదపండితులు, శ్రీ కాళహస్తి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు మరియు వైదిక సిబ్బంది మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది.

# శ్రీశైలం కు కాలినడకన ఇచ్చే భక్తులకు ఉచిత బస్సు సదుపాయం






మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటున్నారు. భక్తులు సౌకర్యార్థం వారు దిగినచోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు దేవస్థానం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించింది. ఈ బస్సులు కైలాసద్వారం నుండి శ్రీశైలం వరకు నడపబడుతున్నాయి. అదేవిధంగా నందిగుడి సర్కిల్ నుంచి ప్రారంభమై గణేశసదన్, సెంట్రల్ పార్కింగ్, విభూతిమఠం జంక్షన్, మల్లమ్మకన్నీరు, శివాజీస్ఫూర్తికేంద్రం, రుద్రాపార్కు, సిద్ధరామప్పకొలను, పాతాళగంగరోడ్డు, ప్రైవేటు సత్రాల మీదుగా మరల నందిగుడి సర్కిల్‌కు చేరుకుంటాయి. కాగా భక్తులరద్దీని బట్టి ఈ రోజు (08.02.2026) నాలుగు బస్సులు నడపబడుతున్నాయి. రేపు (09.02.2026) కూడా నాలుగు బస్సులను నడపడం జరుగుతుంది. అదేవిధంగా ఈ నెల 10 మరియు 11 తేదీలలో రోజుకు ఎనిమిది బస్సులు నడపబడుతాయి. అలాగే 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రోజుకు 10 బస్సులను నడపడం జరుగుతుంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## కొత్త వ్యాధిగా మారుతున్న ఒంటరితనం

ఒకప్పుడు ఒంటరితనం అంటే ఒంటరిగా ఉండటమే అనుకునేవారు. నేడు మాత్రం జనాలతో నిండిన జీవితాల్లో కూడా ఒంటరితనం పెరుగుతోంది. ఇంట్లో కుటుంబం ఉన్నా, చుట్టూ స్నేహితులు ఉన్నా, కార్యాలయాల్లో సహచరులు ఉన్నా మనసు మాత్రం ఖాళీగా మారిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ మార్పు ఒంటరితనాన్ని ఒక వ్యక్తిగత భావనగా కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే కొత్త వ్యాధిగా మార్చుతోందన్న ఆందోళన పెరుగుతోంది. ఆధునిక జీవనశైలి ఈ ఒంటరితనానికి ప్రధాన కారణంగా మారింది. వేగవంతమైన జీవితం, ఉద్యోగ ఒత్తిళ్లు, లక్ష్యాల వెనక పరుగులు ఇవన్నీ మనుషులను బిజీగా ఉంచుతున్నాయి. కానీ ఈ బిజీలో భావాలను పంచుకునే సమయం తగ్గిపోతోంది. మాటలు తగ్గుతున్నాయి, వినే మనసులు అరుదవుతున్నాయి. ఫలితంగా వ్యక్తులు తమ బాధను తమలోనే దాచుకుంటున్నారు.

డిజిటల్ ప్రపంచం మనుషులను దగ్గర చేసిందన్న భావన ఉన్నా, వాస్తవానికి భావోద్వేగ దూరాన్ని పెంచుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. సందేశాలు క్షణాల్లో చేరుతున్నా, మనసులు మాత్రం చేరడం లేదు. వందలాది పరిచయాలు ఉన్నా, మనసు చెప్పుకునే ఒక్కరు కూడా లేకపోవడం నేటి విరోధాభాసం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే చిరునవ్వుల వెనుక, ఒంటరితనం దాగి ఉండటం ఇప్పుడు సాధారణమైపోయింది.

యువతలో ఒంటరితనం మరింత తీవ్రంగా కనిపిస్తోంది. చదువు, ఉద్యోగం, భవిష్యత్తుపై ఒత్తిడి, సమాజం పెట్టే అంచనాలుఇవన్నీ యువ మనసులను కుంగదీస్తున్నాయి. తమ భావాలను చెప్పుకుంటే బలహీనులమవుతామన్న భయం వారిని మౌనంగా మారుస్తోంది. ఈ మౌనం క్రమంగా ఆందోళనకు, మానసిక అలసటకు దారి తీస్తోంది. వృద్ధుల్లో కూడా ఒంటరితనం పెద్ద సమస్యగా మారుతోంది. పిల్లలు ఉద్యోగాల కోసం దూరంగా ఉండటం, కుటుంబ వ్యవస్థలో మార్పులు, సమయం కేటాయించలేని పరిస్థితులు వృద్ధులను భావోద్వేగంగా ఒంటరిగా మారుస్తున్నాయి. శారీరకంగా బలహీనత ఉన్నా, మానసికంగా మాట్లాడే వ్యక్తి లేకపోవడం వారిని మరింత కుంగదీస్తోంది. ఒంటరితనం ప్రభావం కేవలం మనసుతోనే ఆగిపోవడం లేదు. ఇది శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతోందన్న విషయాన్ని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిరంతర ఒంటరితనం నిద్రలేమి, రక్తపోటు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలకు దారి తీస్తోంది. అంటే ఇది కేవలం భావోద్వేగ సమస్య కాదు, ఆరోగ్య సమస్యగా కూడా మారుతోంది. ఈ పరిస్థితికి పరిష్కారం ఎక్కడ ఉంది అన్న ప్రశ్న ఇప్పుడు అత్యంత కీలకం. ఒంటరితనాన్ని వ్యక్తిగత బలహీనతగా చూడడం మానేయాలి. అది ఒక సామాజిక సమస్యగా గుర్తించి, కుటుంబాలు, పాఠశాలలు, కార్యాలయాలు, సమాజం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉంది. మాట్లాడే వాతావరణం, వినే మనసు, అర్థం చేసుకునే దృక్పథం పెరగాలి.

కుటుంబాల్లో కలిసి గడిపే సమయం పెరగాలి. పిల్లలతో మాట్లాడటం, పెద్దల మాట వినడం, స్నేహితులతో కలుసుకోవడంఇవన్నీ విలువైనవిగా మారాలి. పని, సంపాదనతో పాటు అనుబంధాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనిషిని బతికించేది డబ్బు మాత్రమే కాదు, అనుబంధాలే. మొత్తంగా ఒంటరితనం నేడు ఒక మౌన వ్యాధిగా మారుతోంది. కనిపించదు, కానీ లోపలినుంచి మనసును ఖాళీ చేస్తుంది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే సమాజమే ఒంటరిగా మారే ప్రమాదం ఉంది. ఒంటరితనానికి మందు మాటలు, సమయం, అనుబంధాలు. మనిషిని మనిషిగా నిలబెట్టేది అదే. సమాజం ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న రోజే, ఒంటరితనం అనే కొత్త వ్యాధికి నిజమైన చికిత్స మొదలవుతుంది. నిరంతర ఒంటరితనం నిద్రలేమి, రక్తపోటు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలకు దారి తీస్తోంది. అంటే ఇది కేవలం భావోద్వేగ సమస్య కాదు, ఆరోగ్య సమస్యగా కూడా మారుతోంది.

ఈ పరిస్థితికి పరిష్కారం ఎక్కడ ఉంది అన్న ప్రశ్న ఇప్పుడు అత్యంత కీలకం. ఒంటరితనాన్ని వ్యక్తిగత బలహీనతగా చూడడం మానేయాలి. అది ఒక సామాజిక సమస్యగా గుర్తించి, కుటుంబాలు, పాఠశాలలు, కార్యాలయాలు, సమాజం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉంది. మాట్లాడే వాతావరణం, వినే మనసు, అర్థం చేసుకునే దృక్పథం పెరగాలి.

కుటుంబాల్లో కలిసి గడిపే సమయం పెరగాలి. పిల్లలతో మాట్లాడటం, పెద్దల మాట వినడం, స్నేహితులతో కలుసుకోవడంఇవన్నీ విలువైనవిగా మారాలి. పని, సంపాదనతో పాటు అనుబంధాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనిషిని బతికించేది డబ్బు మాత్రమే కాదు, అనుబంధాలే.

మొత్తంగా ఒంటరితనం నేడు ఒక మౌన వ్యాధిగా మారుతోంది. కనిపించదు, కానీ లోపలినుంచి మనసును ఖాళీ చేస్తుంది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే సమాజమే ఒంటరిగా మారే ప్రమాదం ఉంది. ఒంటరితనానికి మందు మాటలు, సమయం, అనుబంధాలు. మనిషిని మనిషిగా నిలబెట్టేది అదే. సమాజం ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న రోజే, ఒంటరితనం అనే కొత్త వ్యాధికి నిజమైన చికిత్స మొదలవుతుంది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





మనగళం శ్రీశైలం : మహాశివరాత్రిని పురస్కరించుకని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు ( 08.02.2026 నుండి18.02.2026 వరకు) నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ రోజు (08.02.2026) ప్రారంభమయ్యాయి. కాగా ఈ ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈ ప్రారంభపూజలలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానాచార్యులు ( అధ్యాపక), అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.

యాగశాల ప్రవేశం :ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు.

వేదస్వస్తి : ఆలయప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.

శివసంకల్పం : వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యుల ( అధ్యాపకులు) వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దీనికే శివసంకల్పం అని పేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్పపఠనం చేశారు.

పుణ్యాహవచనం :గణపతిపూజ తరువాత పుణ్యాహవచనం జరిపించబడింది. వృద్ధి మరియు అభ్యుదయాల కోసం ఈ పుణ్యాహవచనం జరిపించబడింది.

చండీశ్వరపూజ :సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు సృష్టికర్తఅయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో, క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. అందుకే యాగశాల ప్రవేశం తరువాత చండీశ్వరుని ప్రత్యేకంగా పూజాదికాలు జరిపించడం సంప్రదాయం.కంకణ పూజ, కంకణధారణ చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షాబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత కంకణధారణ జరిపించబడింది.

ఋత్విగ్వరణం : కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్విక్కులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

అఖండస్థాపన :ఋత్విగ్వరణం తరువాత అఖండదీపస్థాపన చేయబడింది. అనంతరం వాస్తుపూజ చేయబడింది. తరువాత వాస్తు హోమం నిర్వహించబడింది.

రుద్రకలశస్థాపన :వాస్తు హోమం తరువాత మండపారాధన చేసి రుద్ర కలశస్థాపన చేయబడింది. కలశస్థాపన తరువాత కలశార్చన జరిపించబడింది. తరువాత పంచావరణార్చనలు నిర్వహించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం జపానుష్ఠానాలు జరిపించబడ్డాయి.

అంకురార్పణ :బ్రహ్మోత్సవాల మొదటిరోజు సాయంకాలం జరిగే అంకురార్పణకు ఎంతో విశేషముంది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత పునీత ప్రదేశములోని మట్టిని సేకరించి యాగశాలకు తీసుకువస్తారు. దీనినే " మృత్సంగ్రహణం" అంటారు. తరువాత ఈ మట్టిని తొమ్మిది పాలికలలో (మూకుళ్ళలో) నింపి, దాంట్లో నవధాన్యాలను పోసి, ఆ మట్టిలో మొలకెత్తించే పనిని ప్రారంభిస్తారు. ఈ అంకురారోపణ కార్యక్రమానికి చంద్రుడు అధిపతి, శుక్లపక్ష చంద్రునివలే పాలికలలోని నవధ్యానాలు సైతం దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థిస్తారు. పాలికలలో రోజూ నీరు పోసి నవధాన్యాలు పచ్చగా మొలకెత్తేలా చూస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు.

ధ్వజారోహణ :బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్తంభం మీద పతాకావిష్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ.ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రీకరిస్తారు. దీనికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములోనే భేరీపూజ కూడా నిర్వహించబడుతుంది. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజాదికాలు జరుగుతాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో ఆయాదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్ధతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయములో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు .. సీపీఐ



మన గళం అవుకు : జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీజీ పేరు ను యధావిధిగా కొనసాగించాలి అని అవుకు పట్టణంలోని సీపీఐ నాయకులు జాతీయ ఉపాధి హామీ పథకం ఆఫీసు నందు ఏపీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది . ఈ సందర్భంగా అవుకు సీపీఐ నాయకుడు నాగాంజనేయులు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నష్టము కలిగించేటువంటి కొత్త చట్టం వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని అలాగే ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని కూలీలకు రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారాన్ని వేయనున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి అందే రమేష్ ,ఏ మద్దిలేటి, రామాంజనేయులు, రజాక్ భాష, పెద్దరాజు, రాముడు, చిన్న రాజు, బాలకృష్ణ, చెన్నమ్మ ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు





దక్షిణమాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద, ఆలయ పుష్కరిణి వద్ద, శివదీక్షా శిబిరాల వద్ద మరియు యాంఫీథియేటర్ వద్ద పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ గ్రామోత్సవంలో పలు జానపద కళకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.

1,సీ.నం.1,2 నిత్యకళారాధన వేదిక వద్ద చిరునామ కార్యక్రమం శ్రీ సాయినాట్యాంజలి ఫైన్ ఆర్ట్, నంద్యాల వారిచే సంప్రదాయనృత్యం ఉదయం గం. 10:00 నుంచి పుష్కరిణి (బ్రామరీకళావేదిక) రాత్రి గం. 10.00 ల వరకు, సమయం ,చిరునాను , కార్యక్రమం పంచమ వేద నృత్యాలయం, విజయవాడ వారిచే సమయం కూచిపూడి నృత్యం సాయంత్రం 6.00 గంటల నుంచి శ్రీ యం. నాగచరిత మరియు వారి బృందం, అనంతపురం వారిచే కూచిపూడి నృత్యం 8:00గంటల వరకు శివదీక్ష శిబిరాలు వీనెం. రాత్రి గం.800ల నుండి రాత్రి 10.00 505 చిరునాను కార్యక్రమం సమయం శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి, నెల్లూరు వారిచే శ్రీకృష్ణతులాభారం

2, సాయంత్రం 6.00 నుంచి 9.00 వరకు శ్రీ పట్టాభి రామస్వామి వారి నాట్య కళాసమితి, దోర్నాల వారిచే బ్రహ్మంగారి నాటకం రాత్రి 9.00 నుంచి 1200 వరకు, సీనెం: 1,2,యాంఫీథియేటర్ ( దేవస్థానం గోశాల వద్ద) చిరునామ, కార్యక్రమం, సమయం ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ, శ్రీశైలం వారిచే పార్వతీ కల్యాణం ,సాయంత్రం 6.00 నుంచి 9.00 'లీ శ్రీ జీవభక్తాంజనేయ నాటక కళామండలి. దోర్నాల వారిచే శ్రీకృష్ణ రాయభారం రాత్రి 9:00 నుంచి 12:00 వరకు

## బనగానపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ కు నూతన కమిటీ ఎన్నిక

**– బనగానపల్లె ప్రాంతంలో రెడ్ క్రాస్ సేవలు విస్తృత పరుస్తాం మండల తాసిల్దార్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి**



మన గళం బనగానపల్లె: నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ & గౌరవ కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో సబ్ బ్రాంచ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో భాగంగా బనగానపల్లె మండల రెడ్ క్రాస్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నిక చేసి మండల తాసిల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె మండల సబ్ బ్రాంచ్ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది ప్రెసిడెంట్ గా ఎమ్మార్వో దీ నారాయణ రెడ్డి చైర్మన్ గా సైఫుల్లా వైస్ చైర్మన్ దీ హనుమంతు సెక్రటరీ గా అమీర్ బాష ట్రెజరర్ దీ పరమేశ్వరుడు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా చీ సత్యనారాయణ + నాగమణి గా దాదా ఖాజా పీర్ మేనేజింగ్ కమిటీ మెంబర్లుగా బలరాముడు + గా నాగప్ప దీ సాదక్ బాష ని ఎన్నుకోవడం జరిగినది మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మార్వో నారాయణ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో మండలంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు

## వేదవతి రిజర్వాయర్‌కు రూ.500 కోట్లు కేటాయించాలి..సీపీఐ ధర్నా

**– ఆలూరు నియోజవర్గానికి నీటి ప్రాజెక్టులు లేక వలసలు..ప్రభుత్వానికి సీపీఐ హెచ్చరిక.**
**– బడ్జెట్‌లో న్యాయం చేయకపోతే దశలవారీ ఉద్యమాలు..సీపీఐ నేతలు.**






(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11, 12 తేదీల్లో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వేదవతి నది రిజర్వాయర్ నిర్మాణానికి కనీసం రూ.500 కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించి, వెంటనే పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. సరైన సాగు, తాగునీటి ప్రాజెక్టులు లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలోని పేద ప్రజలు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వలసలను అరికట్టాలంటే రిజర్వాయర్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వాటి ద్వారా తాగునీరు, సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శులు రంగన్న, రైతు సంఘం తాలూకా కార్యదర్శి చాపల గోపాల్, సీపీఐ సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధి లింగ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు శివ, ఉల్లిగప్ప వన్నూరు సాబ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం టిడిపి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కోడుమూరు: కోడుమూరు నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు రూ.4,82,741 /- ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి షేక్ నూర్ ఆఫషన్ 51,519 రూపాయలను మరియు కొప్పుల సుజాత కు 45,075 /-రూపాయలను మరియు బెస్తా రాజశేఖర్ కు 1,20,938/-రూపాయలను మరియు బెపరి జాహెద కు 1,36,128/-రూపాయలను మరియు రామి రెడ్డి పద్మావతి కు 1,29,081/-రూపాయల విలువ గల చెక్కులను పై ఐదుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి మేము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేశారు అలాగే ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం అనేక వినుత్న పథకాలను అమలులోకి తెచ్చిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ తీసుకున్న లబ్ధిదారులు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి డి.విష్ణువర్ధన్ రెడ్డి కి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠం కుటుంబం... ప్రజా సేవ కు అంకితం

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణిలో...టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి.**

(ఆలూరు మనగళం): కర్నూలు జిల్లా, ఆలూరు అతిధి గృహం ప్రాంగణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు టీడీపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివ ప్రసాద్ లు పాల్గొన్నారు. లబ్ధిదారులకు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 87 మంది లబ్ధిదారులకు గాను 49 లక్షల14 వెల 467 రూపాయలు పంపిణీ చేసామని, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యశ్రీ లో వర్తించని వ్యాధులకు సొంత డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పేద ప్రజలకు అందిస్తున్నారని, గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో వైయస్సార్ కార్యకర్తలకు మాత్రమే సీఎం సహాయనిధి అందించే వారిని , మన టిడిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రతి పేదవానికి సీఎం సహాయనిధి అందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమని అన్నారు. త్వరలోనే మరో 60 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తామన్నారు . గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంతమందికి చెక్కులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉన్నారు. అందుకు మా నాయకులు కార్యకర్తలు కృషి ఎంతో ఉందని, అలాగే ప్రత్యేకంగా మా నియోజకవర్గం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





మనగళం శ్రీశైలం : మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవ నాడైన ఈ రోజు (09.02.2026) శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

భృంగి వాహనసేవ : ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు ( 09.02.2026) సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్



ముంబై ఫిబ్రవరి 09, 2026 : మన గళం: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. భారత్‌అమెరికా మధ్య ట్రేడ్ డీల్ ఫ్రేమ్‌వర్క్ ఖరారవడం మార్కెట్‌కు బలాన్నిచ్చింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో పాజిటివ్ సెంటిమెంట్ స్పష్టంగా కనిపించింది. గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలు కూడా దేశీయ మార్కెట్‌కు సహకరించడంతో ట్రేడింగ్ సెషన్ అంతా కొనుగోళ్ల మద్దతు కొనసాగింది.

ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 700 పాయింట్ల వరకు ఎగసిపడింది. చివరికి 485.35 పాయింట్లు లాభపడి 84,065.75 వద్ద ముగిసింది. అదే సమయంలో నిఫ్టీ 173.60 పాయింట్లు పెరిగి 25,867.30 వద్ద స్థిరపడింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో లార్జ్ క్యాప్ స్టాక్స్ మార్కెట్‌ను ముందుకు నడిపించాయి.

బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్లు దాదాపు 8 శాతం వరకు ఎగబాకాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లలోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. బ్యాంకింగ్ రంగంలో పెట్టుబడిదారుల ఆసక్తి పెరగడం మార్కెట్‌కు అదనపు బలం చేకూర్చింది.

ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 90.74 వద్ద కొనసాగింది. విదేశీ పెట్టుబడుల ప్రవాహం స్థిరంగా ఉండటం, ట్రేడ్ డీల్ ఫ్రేమ్‌వర్క్ కారణంగా మార్కెట్‌పై సానుకూల ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద దేశీయ స్టాక్ మార్కెట్‌కు ఇది స్థిరమైన, పాజిటివ్ ముగింపుగా ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇండస్ట్రీనే అల్లాడిస్తున్న బ్యూటీ..



- 19 ఏళ్ల వయసులో తల్లిగా నటించింది..
- 42 ఏళ్ల వయసులో టాప్ హీరోయిన్..

చెన్నై ఫిబ్రవరి 09, 2026 మన గళం, : దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలకు పైగా అగ్రశ్రేణి హీరోయిన్‌గా కొనసాగుతూ, ఇప్పటికీ స్టార్ హీరోల సరసన చేతినిండా సినిమాలతో దూసుకుపోతున్న నటి త్రిష కృష్ణన్. ప్రస్తుతం 42 ఏళ్ల వయసున్నప్పటికీ, ఆమె అందం, గ్లామర్ తగ్గకుండా యువ హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తోంది. చిరంజీవి, ప్రభాస్, ఎన్టీఆర్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ హీరోలతో వరుస హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తెలుగులో ప్రభాస్‌తో చేసిన వర్షం సినిమా తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. అయితే చాలా మందికి తెలియని ఆసక్తికర విషయం ఏంటంటే త్రిష సినీ రంగంలోకి పూర్తిగా ఎంట్రీ ఇవ్వకముందే 19 ఏళ్ల వయసులోనే ఒక ప్రకటనలో తల్లి పాత్రలో కనిపించింది. రెండు సంవత్సరాల చిన్నారికి తల్లిగా ఆమె నటించిన ఈ ప్రకటన అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చింది. మోడలింగ్ రంగంలో కెరీర్ ప్రారంభించిన త్రిష తొలినాళ్లలో పలు ప్రకటనల్లో నటిస్తూ గుర్తింపు సంపాదించింది.

1999లో వచ్చిన జోడి చిత్రంలో సిమ్రాన్ స్నేహితురాలిగా చిన్న పాత్రతో తెరంగేట్రం చేసిన త్రిష 2002లో మౌనం పెసియాతే సినిమాతో కథానాయికగా మారింది. ఆ తర్వాత వరుసగా తమిళం, తెలుగులో భారీ విజయాలు సాధిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తాజాగా తగ్ లైఫ్ చిత్రంలో నటించిన ఆమె ప్రస్తుతం చిరంజీవి సరసన విశ్వంభర సినిమాలో నటిస్తోంది. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా నిలకడగా కొనసాగుతున్న త్రిష ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారింది

# వినీత్, మీనా 'రొస్లిన్' ఆన్ ది వే.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..?




హైదరాబాద్ 09 ఫిబ్రవరి : మన గళం, : మలయాళం, తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని నటుడు వినీత్ మరో ఆసక్తికర ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రేమదేశం సినిమాతో యూత్‌లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న వినీత్, చివరగా తెలుగులో రంగ్ దే సినిమాలో మెరిశాడు. ఇప్పుడు ఆయన, మీనా ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'సీక్రెట్ స్టోరీస్: రొస్లిన్' స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సైకాలజికల్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌ను దృశ్యం ఫేమ్ జీతూ జోసెఫ్ పర్యవేక్షణలో సుమేశ్ నందకుమార్ దర్శకత్వం వహించారు. ఇటీవల జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో మేకర్స్ స్ట్రీమింగ్ డేట్‌ను ప్రకటించారు. ఫిబ్రవరి 27 నుంచి 'రొస్లిన్' స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించారు. అయితే ఇది ప్రసారమయ్యే ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ వెబ్ సిరీస్‌లో సంజనా దీపు స్లిన్ టైటిల్ రోల్‌లో నటించగా, సెంట్రల్ అడ్వర్టైజింగ్ బ్యానర్‌పై మాథ్యూ జార్జ్ నిర్మించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు సమాచారం. సైకాలజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సిరీస్ కథ, మలుపులు ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బాల నటి నుంచి గ్లామర్ క్వీన్ వరకు..

**- చిన్న ఛేంజ్‌తో కుర్రాళ్ల గుండెల్లో గూడు కట్టుకున్న యంగ్ హీరోయిన్**



హైదరాబాద్ ఫిబ్రవరి 09, 2026 ,మన గళం : బాల నటిగా వెండితెరపై అడుగుపెట్టి, తన అమాయకమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సారా అర్జున్ ఇప్పుడు గ్లామర్ క్వీన్‌గా మారుతూ యంగ్ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. చిన్నప్పటి నుంచే సినిమాల వాతావరణంలో పెరిగిన ఈ ముద్దుగుమ్మ, వయసు పెరిగేకొద్దీ తన లుక్‌లో చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ పూర్తిగా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యింది. ముఖంలో అమాయకత్వం అలాగే ఉంచుకుంటూనే, కళ్లలో కనిపించే ఆత్మవిశ్వాసంతో ఇప్పుడు యువత మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తోంది. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ మరియు బ్యూటీ స్టైల్‌తో కూడా సారా ప్రత్యేకంగా కనిపిస్తోంది. చాలామంది హీరోయిన్లు కళ్ల అందాన్ని హైలైట్ చేయడానికి నలుపు కాజల్‌ను వాడుతుంటే, సారా మాత్రం బ్రౌన్ కాజల్‌ను తన బ్యూటీ సీక్రెట్‌గా మార్చుకుంది. బ్రౌన్ కాజల్‌తో స్వల్పంగా స్మడ్జ్ చేయడం వల్ల కళ్లకు మృదువైన, సహజమైన లుక్ వస్తుందని ఆమె చెబుతుంది. ఈ చిన్న మార్పే ఆమె లుక్‌కు కొత్త ఆకర్షణను తీసుకొచ్చింది. మేకప్‌లో అతిగా కాకుండా, నేచురల్‌గా కనిపించేలా చూసుకోవడమే తన స్టైల్ అని చెప్పే సారా, చిన్న చిన్న ప్రయోగాలతో తన అందాన్ని మరింత ఆకట్టుకునేలా మార్చుకుంటోంది. ఫ్యాషన్ విషయంలో కూడా సారా అర్జున్ 'సేఫ్ గేమ్' ఆడకుండా కొత్త ప్రయోగాలకు తెరలేపుతోంది. సంప్రదాయ దుస్తులు అయిన చీరలు, అనార్కలీలకు ఆధునిక టచ్ ఇచ్చి ధరించడం ఆమె ప్రత్యేకతగా మారింది. పాతకాలపు క్లాసిక్ అందాన్ని, నేటి ట్రెండీ స్టైల్‌తో మేళవిస్తూ కనిపించే ఆమె లుక్ యువతను ఆకట్టుకుంటోంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, ఫ్యూచరిస్టిక్ డిజైన్స్‌ను అనుసరించడం ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింత ప్రత్యేకంగా నిలబెడుతోంది. చియాన్ విక్రమ్ నటించిన 'నాన్న' సినిమాలో చిన్నారిగా నటించి గుర్తింపు తెచ్చుకున్న సారా, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్' చిత్రంలో చిన్ననాటి నందిని పాత్రతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రస్తుతం 'యుఫోరియా' చిత్రంతో మెయిన్ లీడ్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. బాలీవుడ్‌లో రణ్‌వీర్ సింగ్‌తో 'ధురంధర్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించడంతో, అన్ని భాషల్లోనూ తనకంటూ ప్రత్యేక ఫ్యాన్‌బేస్‌ను సొంతం చేసుకుంటోంది. ఫ్యాషన్ అంటే కేవలం దుస్తులు మాత్రమే కాదని, వాటిని ధరించే ఆత్మవిశ్వాసమే అసలైన గ్లామర్ అని సారా నమ్ముతుంది. అందుకే ఏ రకమైన ఔట్‌ఫిట్ వేసినా అందులో తనదైన కంఫర్ట్‌ను వెతుక్కుంటుంది. బాలనటి నుంచి గ్లామర్ హీరోయిన్‌గా మారిన ఈ ప్రయాణంలో సారా అర్జున్ చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్టైల్ నేటి తరం యువతులకు ఒక కొత్త దారిని చూపిస్తోంది.

# 2027 సంక్రాంతి బాక్సాఫీస్ రణరంగం.. ఒకేసారి బరిలోకి చిరు, నాగ్, బాలయ్య, వెంకీ!



హైదరాబాద్ 09 ఫిబ్రవరి ,మన గళం : తెలుగు చిత్ర పరిశ్రమకు నాలుగు స్తంభాలుగా నిలిచిన మెగాస్టార్ చిరంజీవి, కింగ్ అక్కినేని నాగార్జున, నటసింహం నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ మరోసారి బాక్సాఫీస్ వద్ద హీట్ పెంచబోతున్నారనే చర్చలు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ సీనియర్ స్టార్ హీరోలు అరవై ఏళ్లు దాటినా అదే ఉత్సాహంతో సినిమాలు చేస్తుండటం అభిమానులకు గర్వకారణంగా మారింది. ఇప్పుడు ఒకే సీజన్‌లో, అదీ సంక్రాంతి వంటి భారీ పండగ సమయంలో తమ సినిమాలను విడుదల చేయాలన్న ప్లాన్ చేస్తున్నారన్న వార్తలు టాలీవుడ్ ట్రేడ్‌లో ఆసక్తిని రేపుతున్నాయి. ప్రతి ఏడాది సంక్రాంతికి మూడు నుంచి నాలుగు పెద్ద సినిమాలు విడుదల కావడం సాధారణమే అయినప్పటికీ, ఈ ఏడాది ఏకంగా ఐదు సినిమాలు థియేటర్లను నింపడంతో వచ్చే సంక్రాంతిపై పోటీ మరింత హోరాహోరీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇప్పటికే విక్టరీ వెంకటేష్ సంక్రాంతి బరిలో దిగడం దాదాపు ఖరారైనట్లే అని సమాచారం. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందనున్న ఆయన తాజా చిత్రాన్ని పండగ సీజన్‌కే తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారట. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకుంటుండటంతో సంక్రాంతికి వెంకీ సినిమా వస్తే థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు తప్పవని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ ప్రాజెక్ట్ 'మెగా 158' కూడా సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతున్నట్టు టాక్ వినిపిస్తోంది. మెగాస్టార్ సినిమాలు పండగ సీజన్‌లో విడుదలైతే అభిమానుల సంబరాలు మరో స్థాయికి చేరుతాయని తెలిసిందే.

నటసింహం బాలకృష్ణ కూడా ఈ ఫైట్‌కు సిద్ధమవుతున్నట్టు వార్తలు ట్రేడ్‌లో చక్కర్లు కొడుతున్నాయి. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఎన్‌బీకే 111'ను కూడా సంక్రాంతినే టార్గెట్‌గా పెట్టుకుని షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. బాలయ్యకు సంక్రాంతి సెంటిమెంట్ గట్టిగానే ఉండటంతో ఈ పండగ సీజన్‌ను వదిలే అవకాశం లేదనే అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో కింగ్ నాగార్జున మాత్రం అందరికంటే ముందే అడుగు వేసి తన సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించడం విశేషం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందనున్న చిత్రం 2027 జనవరి 15న విడుదల అవుతుందని ప్రకటించడంతో సంక్రాంతి బాక్సాఫీస్ పోరుకు తెరలేచినట్టే అయ్యింది. ఇందులో నాగార్జునతో పాటు నాగ చైతన్య కూడా నటించే అవకాశముందనే వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపుతున్నాయి. ఈ నలుగురు సీనియర్ స్టార్ హీరోలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలో దిగితే అది టాలీవుడ్ చరిత్రలోనే అరుదైన సంఘటనగా నిలిచిపోతుంది. గతంలో ఇద్దరు లేదా ముగ్గురు పెద్ద హీరోలు క్లాష్ అయిన సందర్భాలు ఉన్నా, నలుగురు టాప్ సీనియర్లు ఒకే పండగకు పోటీ పడటం మాత్రం చాలా అరుదు. ఫ్యాన్ వార్స్, థియేటర్ల సందడి, ట్రేడ్ అంచనాలు అన్నీ కలిసివస్తే 2027 సంక్రాంతి నిజంగా ఓ భారీ సినీ పండుగగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికి నాగార్జున తేదీ ఖరారు కాగా, మిగతా ముగ్గురు హీరోల అధికారిక ప్రకటనల కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ప్రచారం..ముమ్మరం

- అభ్యర్థి యలమంజులకు అడుగడుగునా నీరాజనం
- ఏకగ్రీవంగా మద్దతు పలికిన న్యాయవాదులు










(మన గళం,కర్నూలు లీగల్) : బార్ అసోసియేషన్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి ప్రభుత్వ ప్లీడర్ యలమంజుల బాలాజీ కి కర్నూలు న్యాయవాదులు బ్రహ్మరథం పట్టారు. సోమవారం నగరంలోని స్థానిక జిల్లా,మున్సిఫ్ కోర్టు ప్రాంగణాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. న్యాయస్థాన ప్రాంగణాల్లో,క్యాంటిన్ వద్ద పలువురు న్యాయవాదులను ఆయన కలిశారు. ఈ నేపథ్యంలో అడుగడుగునా ఆయనకు నీరాజనాలర్పించారు. ఏకగ్రీవంగా త్వరలో జరుగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తమ ప్రాధాన్యతా ఓటును వేసి, వేయించి, యలమంజుల బాలాజీని గెలిపించుకుంటామని న్యాయవాదులు ఘంటాపథంగా చెప్పారు. అంతకు ముందు ఆదివారం నిడ్జూరు సమీపంలోని రవి రిసార్ట్స్ లో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులంతా ముక్తకంఠంతో ప్రభుత్వ ప్లీడర్ యలమంజుల బాలాజీకి తమ మద్ధతు తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో ఆలూరు మధుకు స్వర్ణ పథకం

- రాష్ట్రానికి, కర్నూలు జిల్లాకు గర్వకారణం.

(ఆలూరు మనగళం): శ్రీలంక రాజధాని కొలంబోలో ఈనెల 6న జరిగిన దక్షిణాసియా సెపక్ తక్రా పోటిల్లో ఆలూరుకు చెందిన మధు ప్రతిభ చాటారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో బంగారు పతకం సాధించి దేశానికి ఆంధ్ర రాష్ట్రానికి, కర్నూలు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. స్వర్ణ పథకం దైవసం చేసుకున్న మధును క్రీడ అభిమానులు, స్థానికులు అభినందనలతో ముంచెత్తారు. ఆయన సాధించిన విజయం ప్రాంతీయ యువతకు, ఎంతో ప్రేరణగా నిలుస్తుందని పలువురు క్రీడాకారులు కొనియాడారు.




## మొదటి స్థానంలో ఫుట్‌బాల్.. రెండో స్థానంలో క్రికెట్

హైదరాబాద్ ఫిబ్రవరి 09, 2026,మన గళం, : ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ ఏదన్న చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. అమెరికాలో ప్రతి ఏటా జరిగే సూపర్ బౌల్ సమీపించగానే 'ప్రపంచంలోనే అతిపెద్ద స్పోర్ట్స్ ఈవెంట్ ఇదే' అన్న వాదనలు సోషల్ మీడియాలో ఊపందుకుంటున్నాయి. అయితే గ్లోబల్ స్థాయిలో చూస్తే ఫుట్‌బాల్ (సాకర్) తిరుగులేని రాజుగా నిలుస్తుండగా, డిజిటల్ వీక్షణలో క్రికెట్ వేగంగా దూసుకొస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకాదరణ పరంగా ఫుట్‌బాల్ మొదటి స్థానంలో నిలవగా, క్రికెట్ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.



ప్రపంచంలో అత్యధికంగా వీక్షించబడిన స్పోర్ట్స్ ఫైనల్స్ జాబితాలో ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ అగ్రస్థానంలో ఉంది. 2022లో ఖతార్ వేదికగా అర్జెంటీనాఫ్రాన్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 150 కోట్ల మంది వీక్షించినట్లు ఫిఫా అధికారికంగా



వెల్లడించింది. యూరప్, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాలన్నింటిలోనూ ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈవెంట్ ఇదే కావడం విశేషం. ఫుట్‌బాల్ తర్వాత అత్యధిక వీక్షకులను సంపాదించుకున్న క్రీడగా క్రికెట్ నిలుస్తోంది. 2023లో భారత్ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మంది వీక్షించినట్లు ఐసీసీతో పాటు అధికారిక ప్రసార భాగస్వాములు అంచనా వేశారు. ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లోని భారీ జనాభా ఈ సంఖ్యను గణనీయంగా పెంచింది. బార్క్ గణాంకాల ప్రకారం కేవలం భారత్‌లోనే డిస్నీ స్టార్ నెట్‌వర్క్‌పై ఈ మ్యాచ్‌కు 422 బిలియన్ల వీక్షణ నిమిషాలు నమోదయ్యాయి. అమెరికాలో సూపర్ బౌల్‌కు ఉన్న క్రేజ్ ఎంతో భారీగానే ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్త ప్రేక్షకాదరణ పరంగా చూస్తే అది ఫిఫా ప్రపంచకప్, క్రికెట్ ప్రపంచకప్‌ల స్థాయికి చేరలేకపోతున్నదన్న అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. డిజిటల్ స్ట్రీమింగ్ విస్తరిస్తుండటంతో భవిష్యత్తులో క్రికెట్ వీక్షణ మరింత పెరిగే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

## 1, 2 కాదు భయ్యో.. ఏకంగా 12 వికెట్లతో రప్ఫాడించిన రూ. 8.40 కోట్ల ఐపీఎల్ సెన్సేషన్.. ఎవరంటే?

ఇండోర్ ఫిబ్రవరి 09, 2026 :మన గళం, 202526 రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో జమ్మూ కాశ్మీర్ జట్టు చరిత్ర సృష్టించింది. మధ్యప్రదేశ్‌పై సంచలన విజయం సాధిస్తూ టోర్నమెంట్ చరిత్రలో తొలిసారి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ చారిత్రక విజయానికి అసలు హీరో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ ఔకిబ్ నబీ. ఒక్క మ్యాచ్‌లోనే ఏకంగా 12 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని చిత్తు చేశాడు.

ఇండోర్ హోల్కర్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో ఔకిబ్ నబీ 18.4 ఓవర్లలో 7 వికెట్లు తీసి 40 పరుగులకే కుప్పకూల్చాడు. దీంతో జమ్మూ కాశ్మీర్‌కు తొలి ఇన్నింగ్స్‌లో కీలక ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ తన జోరు తగ్గించని నబీ.. 24 ఓవర్లలో 70 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 110 పరుగులు ఇచ్చి 12 వికెట్లు తీయడంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

291 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మధ్యప్రదేశ్ జట్టు 68.3 ఓవర్లలో 234 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో 66 ఏళ్ల రంజీ ట్రోఫీ చరిత్రలో తొలిసారి జమ్మూ కాశ్మీర్ సెమీఫైనల్ చేరడం విశేషంగా నిలిచింది. వచ్చే వారం ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు జరగనున్న సెమీఫైనల్‌లో జమ్మూ జట్టు తలపడనుంది. ఔకిబ్ నబీ కెరీర్ విషయానికి వస్తే.. ఇప్పటి వరకు రంజీ ట్రోఫీలో 8 మ్యాచ్‌ల్లో 14 ఇన్నింగ్స్‌లకు 46 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 12.54 సగటుతో అతడి బౌలింగ్ దేశవాళీ క్రికెట్‌లో సెన్సేషన్‌గా మారింది.

ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2026పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని వేలంలో రూ. 8.40 కోట్లకు కొనుగోలు చేయగా, అన్‌క్యాప్డ్ భారత ఆటగాళ్లలో అత్యధిక ధర పలికిన వారిలో ఒకడిగా ఔకిబ్ నబీ ప్రత్యేక గుర్తింపు పొందాడు. రంజీలో చూపిన ఫామ్‌ను ఐపీఎల్‌లోనూ కొనసాగిస్తే.. రాబోయే రోజుల్లో టీమిండియా తలుపు తట్టే అవకాశముందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.